# జకోటియా కాంప్లెక్స్ లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం



4 లో


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 30 మార్చి, 2024 | పేజీలు : 05



# వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

## లోక్‌సభ ఎన్నికల ముంగిట బిఆర్ఎస్‌కు షాక్‌లు

## పార్టీని వీడుతున్న ముఖ్య నాయకులు

## ఇక కాంగ్రెస్ గెలుపు సునాయాసమే

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** లోక్‌సభ ఎన్నికల ముంగిట రాజకీయ సమీకరణాలు వేగంగ మారుతున్నాయి. నిన్నటి వరకు బీఆర్ఎస్‌లో కీలక పాత్ర వహించిన వారందరూ కాంగ్రెస్, బీజేపిలలో చేరుతుండడంతో బీఆర్ఎస్ పూర్తిగా డీలా పడిపోతున్నది. బీఆర్ఎస్‌లో కీలక నాయకునిగా పేరు పొందిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన ఆయన కూతురు కడియం కావ్య కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాలలో సంచలనం రేపింది. వరంగల్ లోక్‌సభకు అభ్యర్థిగా పోటీపడిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను కాదని పార్టీ అధిష్టానం వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా  కడియం కావ్యను ప్రకటించింది. దీంతో ఇప్పటికే వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బీఆర్ఎస్‌ను వీడి బీజేపిలో చేరగా ఆయనే బీజేపి అభ్యర్థిగా ఎంపికయ్యారు.  మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లాంటి ముఖ్య నేత పార్టీని వీడడం బీఆర్ఎస్ శ్రేణులకు మింగుడుపడని అంశంగా మారింది. ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆ పార్టీని వీడడంతో లోక్‌సభ ఎన్నికలలో రాజకీయంగా




పెద్ద నష్టమని భావిస్తున్నారు. కాగా ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల పరంగా కాంగ్రెస్ పార్టీ ఒకడుగు ముందు ఉండగా మిగిలిన పార్టీలు వివిధ కార్యక్రమాల పేరుతో జనం వద్దకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నాయి. రాష్ట్రంలో అత్యధిక లోక్‌సభ నియోజక వర్గాలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికకు కసరత్తు మొదలు పెట్టింది. మహబూబాబాద్ లోక్‌సభా స్థానం నుండి మాజీ కేంద్ర మంత్రి బలరామ్ నాయక్‌ను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించగా వరంగల్ నుండి పోటీ చేసే అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదు. ప్రస్తుతం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లేదా ఆయన కూతురు కడియం కావ్యను అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉందంటున్నారు. కాగా బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు సిట్టింగ్ ఎంపీలలో మహబూబాబాద్ నుండి తిరిగి మాలోతు కవితను ప్రకటించగా ఆమె కూడా పోటీ నుండి తప్పుకుంటారన్న వార్తల నేపథ్యంలో తానే పోటీ చేస్తానని ప్రకటించారు. వరంగల్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్ ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు బీజేపి గడిచిన ఎన్నికలలో పెద్దగా ప్రభావం చూపక పోవడంతో కొంత వెనుకబడినా లోక్‌సభ ఎన్నికలలో గట్టి పోటీని ఇవ్వాలని చూస్తున్నది. ఈ సారి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని మహబూబాబాద్ నుండి బీఆర్ఎస్ మాజీ ఎంపి ప్రొఫెసర్ సీతారామ్ నాయక్‌కు అవకాశం ఇవ్వగా వరంగల్ నుండి బీఆర్ఎస్ నుండి బీజేపిలో చేరిన  వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను వరంగల్ అభ్యర్థిగా ప్రకటించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వరంగల్, మహబూబాబాద్ లోక్‌సభా స్థానాలు ఉన్నాయి. వీటిలో వరంగల్ ఎస్సీ సామాజిక వర్గానికి, మహబూబాబద్ నియోజక వర్గం ఎస్టీ సామాజిక వర్గానికి రిజర్వ్ చేయబడ్డాయి. ఈ రెండు నియోజక వర్గాల పరిదిలో గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో మెజారిటి అసెంబ్లీ నియోజక వర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించారు. వరంగల్ లోక్ సభ పరిధిలో 7 అసెంబ్లీ నియోజక వర్గాలలో 6 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు ఒక్క స్టేషన్ ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు.ప్రస్తుతం కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరితే కాంగ్రెస్ సునాయాసంగా విజయం సాధించగలదని చెబుతున్నారు. ఇక మహబూబాబాద్ లోక్ సభ నియోజక వర్గం పరిధిలో 7 అసెంబ్లీ నియోజక వర్గాలలో భద్రాచలం అసెంబ్లీ నియోజక వర్గంలో మాత్రమే బీఆర్ఎస్ గెలుపొందగా మిగిలిన ఆరు చోట్ల కాంగ్రెస్ విజయం సాధించింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు లోక్ సభ స్థానాలలో కాంగ్రెస్‌కే అనుకూలంగా వాతావరణం మారినట్లు అయింది.


# రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాల్లో  ప్రత్యేక పూజలు చేసిన మంత్రి  పొన్నం ప్రభాకర్

✻ తెలంగాణ ప్రజలందరిని చల్లగా చూడు తల్లి..



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మహిమాన్వితమైన మహారేణుక (ఎల్లమ్మ) దేవి 48 వ వార్షికోత్సవాల్లో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రేణుక మాత వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకం, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక అర్చన చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ  ప్రతి ఏట ఎల్లమ్మ వార్షికోత్సవాలకు హాజరై మొక్కుబడులు చెల్లించుకోవటం ఆనవాయితీగా వస్తుందన్నారు. రేణుక మాత తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిని చల్లగా చూడాలని, ప్రజలందరికి ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కులగచేయాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. గీతాపారిశ్రామిక సంఘం సభ్యులు, మంత్రి పొన్నంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గీతాపారిశ్రామిక సంఘం ప్రతినిధులు కిష్టయ్య, రాహుల్, బాల్‌కిషన్, సునిల్, దీరజ్, భాస్కర్, చక్రదర్‌గౌడ్, సూర్యవర్మ, సతీష్ పాల్గొన్నారు

# ఎర్రగట్టు జాతర ముగింపు ఉత్సవాల్లో ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హసన్‌పర్తి భీమారం గ్రామాలు సంయుక్తంగా నిర్వహించే ఎర్రగట్టు వెంకన్న జాతర ఉత్సవ వేడుకలు శుక్రవారం ముగింపు వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై వెంకన్న స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై వెంకన్నను దర్శించుకున్నారు. దీంతో భక్తులతో కిట కిటలాడింది. మొదటి రోజు సోమవారం రాత్రి భీమారం గ్రామాల నుంచి ఆలివేలు మంగమ్మ పద్మావతి సమేత శ్రీనివాసుడి మూర్తులు గుట్టకు చేరాయి. అనంతరం విశ్వక్సేన సేవా సమితి కల్యాణ మండపంలో నిర్వహించిన శ్రీవారి కల్యాణంతో జాతర వేడుకలు ప్రారంభమయ్యాయి. రెండవ రోజు మంగళవారం చిన్న రత్తాల చక్రాల బండ్ల ప్రదర్శన మూడవ రోజు బుధవారం విశేష పూజ కుంకుమార్చన ప్రసాద వితరణ, నాలుగవ రోజున గురువారం శ్రీవారి క్షీరాభివషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో కిషన్‌రావు నేతృత్వంలో 14 మంది ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంత పార్థసారథి ఆచార్యులు, ఆరుట్ల శ్రీనాథచార్యులు, శ్రీధర్ ఆచార్యులు స్వామి వారికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విశ్వక్సేన సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆరెల్లి వెంకటస్వామి, కనపర్తి రాజు, వింజమూరి రమణ, వేల్పుల సదానందం, ఆరెల్లి శ్రీనివాస్, పెద్దమ్మ సురేష్, జన్ను శైలజ, సర్వోత్తమరెడ్డి, సాయి చరణ్ పటేల్, అశోక్‌కుమార్, సంఘాల ప్రశాంత్‌కుమార్, చల్ల సుమంత్ యాదవ్, శ్రీనాథ్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, శివరాం పాల్గొన్నారు.

✻ ముగిసిన ఎర్రగట్టు వెంకన్న జాతర

హోలీ పండుగ పర్వదినంతో ప్రారంభమై ఐదు రోజుల పాటు జరిగిన ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి జాతర వేడుకలు శుక్రవారం ముగిసినట్లు ఈవో కిషన్‌రావు తెలిపారు. ఉత్సవ మూర్తులను సాయంత్రం పెద్ద రత చక్రాల బండి మీద హసన్‌పర్తి చిన్న రథ చక్రాల బండి మీద భీమారం గ్రామాలకు మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్తామన్నారు. ఉత్సవ మూర్తులను చేర్చేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపి టికెట్ మాదిగలకే ఇవ్వాలి

**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉంటుందని జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మారపాక రవి అన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ మూడు పార్లమెంట్ స్థానాలకు గాను ఇప్పటికే రెండు మరో వర్గానికి ఇవ్వగా మాదిగలకు అవకాశం రాలేదు. కనీసం వరంగల్ స్థానాన్ని అయినా పార్టీ అధిష్టానం మాదిగల అందించి మాదిగ సామాజిక వర్గానికి సముచిత స్థానం గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని జెడ్పి స్టాండింగ్ కమిటీ చైర్మన్ పార్టీ జిల్లా నాయకుడు మారపాక రవి కోరారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిగలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు సరైన ప్రాధాన్యత ఇస్తుందనే నమ్మకంతో మాదిగలు ఉన్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని మాదిగలకు కేటాయించి వారి అస్తిత్వానికి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ అధిష్టానం పై ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో మెజార్టీ



ఓటర్లు ఎస్సీ మాదిగలే ఉన్నందున మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దళితులకు సముచిత గౌరవం దక్కుతుందనే ఆశాభావం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దళితులని ప్రగాఢ నమ్మకం దళితుల్లో ఉందన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టడంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు స్థానం మాదిగలకు కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్టుగా అందిస్తామన్నారు.

## ఏసుక్రీస్తు సిలువలో మరణం

**ప్రజాపక్షం/వేలేరు :** ప్రపంచమానవాలి మనుగడకోసం ప్రభువైన ఏసుక్రీస్తు సిలువపై మరణం పొందాడని సేయింట్ఫ్రాన్సిస్డిసేల్స్చర్చ్ దేవాలయ విచారణగురువు ఫాదర్ ఎర్ర కిరణ్ శుక్రవారం తెలిపారు వేలేరు మండకేంద్రంలోని కాలణీలలో గుడ్ఫ్రైడే వేడుకల సంధర్భంగా సిలువమార్గాన్ని భక్తులతో నిర్వహించారు కార్యక్రమంలో విచారణగురువు ఫాదర్ ఎర్ర కిరణ్, సిస్టర్లు సుపీరియర్ జపమాలరాణి, సంగీత, రజిత, రజిని, ఉపదేశి గడ్డమీది సంపత్, మారపాక పద్మ, ధనుంజయ్, ప్రజ్వల్ యూత్ కమిటీ సభ్యులు, సంఘస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జఫర్గడ్ గ్రామ ఆలయాల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజాపక్షం/జఫర్గడ్ ః** జఫర్గడ్ మండల కేంద్రంలోని ఆలయాల అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శుక్రవారం స్థానిక రామాలయం వద్ద జరిగిన సమావేశంలో గ్రామంలో ఉన్నా ఆలయాల అభిహృద్ధి కోసం త్వరలో శివాలయంలో ధ్వజ స్థంభం ప్రతిష్టపనా కోసం గ్రామంలో ఉన్నా పెద్దలు సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి కమిటీని ఎన్నుకోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఆలయాల కమిటీ చేర్మెన్ గా మంచాల ఎల్లయ్య అధ్యక్షులు గా అన్నెబోయిన బిక్షపతి, వైస్ చైర్మన్ గా తాటికాయల యాకయ్య కోశాధికారిగా అంచురి యుగేందర్ దత్త సలహాదారులుగా ఇరాబత్తిని అంజయ్య, సభ్యులుగా కన్న సోమశేఖర్, పట్టపురి విజయ్ గౌడ్, తాటికాయల రాజేందర్, నంచర్ల యాదగిరి, జ్యోతి యాకయ్య, నల్లబోయిన రాజు, సింగారపు రమేష్, మొగిలిపాక నర్సింగం, ధాంచెట్టి సోమన్న, సముద్రాల ఎల్లయ్య, మాత్రాశి రమేష్, ఠాకూర్ రంజిత్ సింగ్, సోమనర్సయ్య, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## భువనగిరి పార్లమెంట్ ఎంపి సీటు గెలుపు ఖాయం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** వరంగల్ పార్లమెంట్ ఎంపి సీటు గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్రెడ్డి అన్నారు. శుక్రవారం విమానాశ్రయంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్రెడ్డికి స్వాగతం పలికారు. ఆయనకు పూలబేకేను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంత్రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ టిక్కెట్టు కష్టపడిన వారికే ఇచ్చారన్నారు. చామల కిరన్కుమార్రెడ్డి పార్టీ కోసం ఎంతగానో పనిచేశారన్నారు. కిరణ్కుమార్రెడ్డి గెలుపుకోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు కష్టపడి పనిచేస్తారన్నారు. కిరణ్కుమార్కు స్వాగతం పలికిన వారిలో కొమ్మూరి ప్రశాంత్రెడ్డితో పాటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/మహాముత్తారం :** తెలుగుదేశం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 42ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆపార్టీ పెద్దపెల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీ అక్కపాక తిరుపతి, పెద్దపెల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరాచారి పార్టీ జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ 42 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కేంద్రంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు గారు పార్టీ కి అంకురార్పణ చేసారన్నారు. బీసి, యస్సీ, యస్టీ లకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యం తో నాడు అన్నగారు పెట్టిన పార్టీ నేటికీ బడుగు బలహీన వర్గాల మదిలో చెరగని ముద్రవేసిందన్నారు. పేదవాడు అర్ధాకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయల కేకిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు.



సగం ధరకే జనతా వస్త్రలు, అందరికీ పక్కా ఇల్లనిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదం తో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణ లో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందాన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ఇంచార్జి అందె భాస్కరాచారి, పెద్దపెల్లి పార్లమెంట్ కార్యదర్శి కోల కిషన్ రావు,టౌన్ అద్యక్షులు కొప్పుల మురళి, పెద్దపెల్లి మండల అద్యక్షులు కలవేణ రాజేశం, కమాన్ పూర్ మండల అద్యక్షులు కీర్తి సత్యనారాయణ, రామగిరి మండల అధ్యక్షులు కంటిపూడి రామకృష్ణ, నాయకులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ కడియం శ్రీహరి దిష్టి బొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం/స్టేషన్ఘనపూర్ :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న క్రమంలో శుక్రవారం స్టేషన్ ఘనపూర్ బీఆర్ ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో తమపై కేసులు పెట్టించిన కూడా నేడు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్టు ఇస్తే కార్యకర్తలు కష్టపడి కడియం ను గెలిపించుకున్నామని తెలిపారు. అదేవిధంగా ఆయన కుమార్తె కడియం కావ్యకు బీ ఆర్ ఎస్ వరంగల్ ఎంపీ టిక్కెట్టు ప్రకటించినప్పటికి పార్టీకి ద్రోహం చేసి ఢిల్లీ నవాబులకు గులాం గిరి చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటన్నారు. కడియం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాదని ఎద్దేవా చేశారు. బీఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తనను చేరదీసి ఉమ్మడి జిల్లా పరంగా సముచిత స్థానం కల్పిస్తే ఆపార్టీకి మోసం చేసి కొంతమంది దళిత నాయకుల రాజకీయ భవిష్యత్తును అనగదొక్కి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న కడియం శ్రీహరి, కావ్యలకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ పొన్నం రంజిత్ గౌడ్, ముక్కెర మహేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు గొడుగు సంజీవ, కుంభం కుమార స్వామి, లకావత్ చిరంజీవి, ఆకారపు అశోక్, ఆకుల శివశంకర్, జోగు రాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే.... దేశరాజుపల్లి

**కమలాపూర్/ప్రజాపక్షం ః** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ కు కమలాపూర్ మండలంలోని అత్యధిక ఓట్లు వేయించిన ఘనత దేశరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులే కారణమని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. అదే ఊపుతో నేడు అదే గ్రామంలోని బిఆర్



ఎస్ పార్టీకి చెందిన దాసరి ధనాకర్, పోతన బోయిన రాజ్ కుమార్, సముద్రాల శ్రీనివాస్, మర్రిపల్లి సమ్మయ్య, మోకిలే దామోదర్, రవీందర్, రమేష్, రంజీత్, సంధాని, **30** మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల కృష్ణ, సముద్రాల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చెరుపల్లి రామచంద్రం, నాంపల్లి ప్రభాకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరి ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేయాలి



**ప్రజాపక్షం/వేలేరు :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంనుండి బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎ గా గెలిచిన కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి ఎంఎల్ఎ పదవికి రాజీనామ చేయాలని వేలేరు బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు మరిజె నర్సింగారావు,జడ్పిటిసి చాడ సరిత అన్నారు.శుక్రవారం వేలేరు మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి సంధ్యభూపతి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో మాట్లాడారు కడియం శ్రీహరి గతంలో టిడిపి పార్టీనుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నీకు కెసిఆర్ మంత్రిపదవేకాకుండా డిప్యూటి సిఎం,ఎంఎల్సిలాంటి పదవులు కట్టబెట్టి నీకూతురుకు వరంగల్ ఎంపి టిక్కెట్ ఇవ్వడం జరిగింది కాని బిఆర్ఎస్ పార్టీని మోసం చేసిన నీవు ఎంఎల్ఎ పదవికి, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామచేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో జడ్పిటిసి చాడ సరిత, వైస్ఎంపిపి సంపత్, మాజీసర్పంచ్ కాయిత మాధవరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జాని, ఎంపిటిసి బత్తుల జ్యోతి, మహేందర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సేవా నిధి సహాయం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో బిర్రు ఉప్పలయ్య అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. సమాచారం తెలిసిన ఉప్పలయ్య కుమారుడు ప్రొఫసర్ డాక్టర్ బిర్రు దేవేందర్ బాల్యమిత్రులు సేవా నిధి మిత్రబృందం 1988/89 టెన్త్ బ్యాచ్ సభ్యులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఉప్పలయ్య చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అంతేకాకుండా దేవేందర్ తో పాటు వారి కుటుంబ సభ్యులు నందనము సొసైటీ డైరెక్టర్ పద్మా కుమారస్వామి, డాక్టర్ రామన్న, బాబు లను ఓదార్చి సానుభూతి తెలిపారు. అనంతరం సేవా నిధి ద్వారా రూ"" 5116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవ నిధి కార్యనిర్వహక కమిటీ సభ్యులు ఆరెల్లి శ్రీనివాస్ గోలి కొమురయ్య బిర్రు యాకయ్య మాజీ సర్పంచ్ ముత్యం సంపత్ బిర్రు పూలమ్మ మాధవరెడ్డి దేవేందర్ ఇంటర్ క్లాస్మేట్స్ శ్యాంసుందర్ రెడ్డి రమణాచారి పంతిని మాజీ ఎంపీటీసీ ముంజ చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ఫ్రైడే సందర్భంగా చర్చీల్లో ప్రార్థనలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** గుడ్ఫ్రైడే సందర్భంగా శుక్రవారం క్రిస్టయన్లు చర్చిల్లో ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా చర్చిలు క్రిస్టియన్లతో నిండిపోయాయి. జనగామలోని ఉండ్రుపుర బాప్టిస్టు చర్చితో పాటు అంబేద్కర్ నగర్, గుండ్లగడ్డ, ధర్మకంచ, హైదరాబాద్ రోడ్డులోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. జనగామతో పాటు తరిగొప్పుల, దేవరుప్పుల, రఘునాథపల్లి మండలాల్లో క్రిస్టయన్లు అత్యధికంగా ఉండడగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఏసుక్రీస్తును శిలువ వేసిన రోజు కావడంతో బాదాతప్పదహృదయంలో ప్రార్ధనలు చేశారు. 41 రోజుల పాటు ఉపవాస దీక్షలు ఉన్న వారంతా శుక్రవారం వారి దీక్షల్ని విరమించారు. జనగామలోని ఉండ్రుపుర బాప్టిస్టు చర్చిలో పాథర్ ఫిలిప్ సారధ్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వయించగా పెద్ద ఎత్తున క్రిస్టియన్లు పాల్గొన్నారు. ఉదయం నుండి మద్యాహ్నాం 3 గంటల వరకు ప్రత్యేక ప్రార్ధనలు చేయగా 4 గంటలకు బోజనాలు చేసి ఉపవాస దీక్షల్ని విరమించారు. గుడ్ఫ్రైడే సందర్భంగా ఇంటిల్లిపాది అందరు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

## అడ్వకేట్ కమిటీ మెంబర్‌గా విక్రమ్



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** మండలం కట్రియాల గ్రామానికి చెందిన న్యాయవాది బండారి విక్రమ్ శుక్రవారం వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన వరంగల్ న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ఎన్నిక అవడానికి సహకరించిన న్యాయవాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మానవుల పాపం కోసం ఏసు సిలువ రక్తం కార్చి మరణించాడు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఎక్లేషియ పెంతేకోస్తు చర్చిలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో శుక్రవారం చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానవాళి పాప విముక్తి కోసం మరణించి తిరిగి లేచిన దేవుడు యేసు ప్రభువు అన్నారు. క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏలియా, అబ్రహం, రజిత కుమార్, రజిత ఏలియా, దయాకర్ కృష్ణవేణి, విజయ కరుణాకర్, రక్షణ వికాస్, పుల్లయ్య, కుమారస్వామి మానస, ప్రవీణ్, అనిల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌పై ఫిర్యాదు

**ప్రజాపక్షం/సంగెం :** సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం సంగెం ఎస్సై నరేశ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేశ్‌గౌడ్‌లు మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల తరువాత సీఎం బీజేపీలో చేరుతారని అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. వెంటనే మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని సీఎం రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలన్నారు. సీఎం పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నందుకు కేటీఆర్‌పై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోతు రవీందర్, ఏపీ ఆర్, జగన్నాథచారి, అచ్చ నాగరాజు, పులి సాంబయ్య, మాజీ సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/కేసముద్రం :** ఇంటికన్నె గ్రామ మాజీ వార్డు సభ్యులు చలగోల ముత్తయ్య కుమారుడు నవీన్ వివాహము నకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, రిసెప్షన్ లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వారి వెంట ఈ యొక్క కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి ఐత సారయ్య మాజీ ఎంపీటీసీ రాజులపాటి కట్టయ్య, బుర్ర బిక్షపతి, మిట్ట కడుపులో యాకయ్య, బుర్ర ప్రభాకర్, మల్యాల లక్ష్మీనారాయణ, శ్రీను, భూక్య దేవ, భూక్య రమేష్, వరదల్లి కలమ్మ, ఉమా వర్ధిల్లు సుమలత పాల్గొనినారు.

# బిఆర్ఎస్ పార్టీ మునిగే నావ

### అందులో ఎవరు ప్రయాణించలేరు
### బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులే కనుమరుగు
### మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** బీఆర్ఎస్ పార్టీ మునిగే నావ లాంటిదని దాంట్లో ప్రయాణించడానికి ఎవరు సిద్ధంగా లేరని, బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థులే పోటీ చేయలేక కనుమరుగవుతున్నారని, బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ఓ ఫంక్షన్ హాల్ లో బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న వెంకట్ రాం రెడ్డి జిల్లా కలెక్టర్ గా పని చేసినప్పుడు కనీసం ప్రజల సమస్యల పైన ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించలేదన్నారు. అలాంటి వ్యక్తి ఎంపీ గెలవడానికి పేద విద్యార్థుల విద్య కోసం 100 కోట్లు కేటాయిస్తాన్ననడం హర్షణీయంగా ఉందన్నారు. రాజకీయాల్లో ధనం బలం ఉన్నవారు గెలవాలనుకుంటే ఆదాని, అంబానీ లాంటివారు ప్రధాన మంత్రి అయ్యేవారు అని, ప్రజాబలం ఉన్న మోడీ ప్రధానమంత్రి అయ్యారన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, ఏ నాడు కూడా ప్రజా సమస్యల పైన పాపన్నపేట మండలానికి వచ్చింది లేదన్నారు. భూమి ఆకాశం పై విశ్వాసముండే రైతు ఎలా పంట పండిస్తారో అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రధాని కావడానికి, ఎంపీగా రఘునందన్ రావు గెలవడానికి కార్యకర్తలు కూడా అంతే నమ్మకముతో పనిచేయాలన్నారు. మూడవసారి ప్రధాని మోడీ కావడానికి కార్యకర్తలందరూ యుద్ధ నౌక, సైనికులు లాగా, పనిచేయాలన్నారు. ప్రజా క్షేత్రంలో బిజెపికి ఎలా ఓట్లు రాబట్టాలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, అసెంబ్లీ ఇంచార్జ్ పంజా విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు బికోండ రాములు, సీనియర్ నాయకులు సత్యం, సంతోష్ చారీ, నరేష్, కిష్టయ్య దుర్గయ్య పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి సహాయం అందించిన ముస్లిం కుల సంఘం



**ప్రజాపక్షం/కేసముద్రం :** పట్టణ శివారు బ్రహ్మంగారి తండా కాలనీలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ మహ్మద్ ఆజం ఖాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం రోజు కేసముద్రం మండల ముస్లిం కుల సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం, 7500 రూపాయల నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ మాట్లాడుతూ కేసముద్రం మండలంలో ముస్లింల సమస్యలపై స్పందించి పరిష్కారం చేయడానికి మండల ముస్లిం కుల సంఘం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ముస్లిం కులంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా కమిటీ తరఫున మా వంతు సహాయంగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హఫీజ్, షేక్ నయీం, షేక్ అక్బర్, షేక్ మైబు సుభాని, షేక్ బాషుమియ, మహమ్మద్ యాకూబ్ పాషా, షేక్ సర్వర్, షేక్ సలీం, మహమ్మద్ గఫార్, మహ్మద్ యాకూబ్ పాషా, జావిద్, రఫీ, అషీద్ లు పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మకు బోనాలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** జిల్లాలో ప్రసిద్ధి చెందిన తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు అమ్మవారికి బోనాలు, అగ్నిగుండాలు నిర్వహించారు. బోనాల ముందు శిగాలు ఊగుతూ ర్యాలీగా పెద్ద ఎత్తున బోనాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ వద్దకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి వారి మొక్కులు సమర్పించుకున్నారు. ఆలయ ఈవో మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు చేశారు. జాతర సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మరో రెండు రోజులపాటు జాతర ఉత్సవాలు ఉంటాయి. ఇఓ మోహన్ రెడ్డి ఆలయ కమిటీ బృందం సభ్యులు తెలిపారు. ఆలయ ఉత్సవ కమిటీ బృందం తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ చారి, నారాయణరెడ్డి, హనుమాన్ల రాములు, సల్ల పర్వతాలు, సునీతమహేష్, ఆర్ మహేందర్ నాయక్, తలారి బిక్షపతి, లక్ష్మీనారాయణ గౌడ్, గ్రామ పెద్దలుకొండల్ రెడ్డి, మాజి ఆలయ కమిటీ చైర్మన్ సాయ గౌడ్, గోపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాణిక్య రెడ్డి, సయ్యద్ బాషా, ఎస్కె కాలేద్, టి.రాంరెడ్డి, గ్రామస్తులు భక్తుల పెద్దలు పాల్గొన్నారు.



## ఏసుక్రీస్తు జీవితం మానవాళికి ఆదర్శం



### ఏసు బోధలు అనుసరణీయం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఏసు ప్రభు బోధలు అనుసరణీయమని భూపాలపల్లి సి ఎస్ ఐ చర్చ్ ఫాస్ట్రేట్ చైర్మన్, రెవరెండ్ ఎం.కనక రత్నం అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సి ఎస్ ఐ చర్చి లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలో గుడ్ ఫ్రైడే రోజు ఏసుప్రభు శిలువలో మాట్లాడిన ఏడు మాటలపై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కనక రత్నం మాట్లాడుతూ, ఏసుప్రభు జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శనీయమని, ఈ లోక పాపముల కోసం సిలువ వేయబడి తిరిగి పునరుద్ధానం చెందాడని వివరించారు. ప్రపంచ శాంతి కోసం యేసు బోధలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన చూపిన మంచి మార్గంలో మనమంతా పయనించాలని హిత బోధ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రెటరీ దుప్పటి మొగిలి, ట్రెజరర్ పి వినోద రావు, డబ్ల్యూ ఎఫ్ ప్రెసిడెంట్ సంకీర్తన కనకరత్నం, స్టీవార్డ్ ఎం ఇమాన్యుయల్, డిసిసి లు డానియల్ రాజు, శ్రీదేవి ముత్యం రాజు, యూత్ సెక్రటరీ,జిసిసిలు జి.ప్రేమ్, కే సాగర్, జి లలిత లాజర్, రవికుమార్, కృపానంద్ పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ అధ్యక్షులు చంద్రరుషికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/జనగామటౌన్ :** జనగామ బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన యెనగందుల చంద్రరుషిని పద్మశాలి సంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, సీనియర్ లాయర్ శ్రీరాం శ్రీనివాస్, పోపా వైస్ ప్రెసిడెంట్ దోర్నాల కుమార్, పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్, పోపా సహాయ కార్యదర్శి మాదాసు ఎల్లయ్య, ఆంజనేయులు, సురేందర్, నర్సయ్య, పరమేశ్వర్, లక్ష్మి నారాయణ, యాదగిరి, శ్రీనివాస్, బీమనాదం హరీష్ పాల్గొన్నారు.



## ఘనంగా ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని మజీద్‌లో ముస్లిం సోదరులకు వెల్దుర్తి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆవుసుల మల్లేశ్ చారి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం మత సామరాస్యనికి నిదర్శమని ఆయన అన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, కృష్ణ, పోతిరెడ్డి, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ బస్సు పాసులను పంపిణీ చేయనున్నట్లు ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గ్రేటర్ హైదరాబాదు జోనల్ పరిధిలో ఉన్నటువంటి మనోహరాబాద్ మండల్ తహసిల్దార్ కార్యాలయంలో శనివారం అనగా 30/03/2024 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వికలాంగులకు బస్సు పాసులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున మనోహరాబాద్ మండల పరిధిలో ఉన్న 17 గ్రామాలలో నివసించే దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వికలాంగులు ఉచిత బస్ పాస్ సౌకర్యం పొందేందుకు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఐడి కార్డ్, సర్వీస్ ఛార్జ్ 50 రూపాయల నగదు తీసుకొని మండల కార్యాలయం వద్దకు రావాలని సూచించారు.

## మెదక్ ఎంపి అభ్యర్థుని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ ని ప్రకటించడంతో మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ డైరెక్టర్ వీరబోయిన గోపాల ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు కొత్తకాపు శ్రీనివాస్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పటాన్చెరువు లో నీలం మధు ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న లోక్సభ ఎన్నికల్లో మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తూ భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకలి నరసింహ, ఊట్ల సత్యనారాయణ ముదిరాజ్, నరసింహ చారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్, రాజు పాల్గొన్నారు.


# జకోటియా కాంప్లెక్స్ లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** వరంగల్ నగరంలోని 22వ డివిజన్ ప్రాంత పరిధిలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ సమీపంలో గల జకోటియా షాపింగ్ కాంప్లెక్స్ లో ఏసి షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండవ అంతస్తులో గురువారం రాత్రి భారీగా మంటలు చెలరేగాయి. మూడు ఫైర్ ఇంజన్లతో అధికారులు, సిబ్బంది దాదాపు గంటన్నరకు పైగా శ్రమించి మంటలను కాస్త అదుపు లోకి తీసుకొచ్చారు. కాగా మంటలు పూర్తి స్థాయిలో అదుపులోకి రాకపోవడంతో వర్ధన్నపేట పరకాల నుండి మరో రెండు ఫైర్ ఇంజన్లను వెంటనే రప్పించి మూడు గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిస్థా యిలో అదుపులోకి తీసుకొచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ ప్రావీణ్య, కమిషనర్ అశ్వినీ, జకోటియా కాంప్లెక్స్ లో జరుగు తున్న భారీ అగ్ని ప్రమాదాన్ని తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమి షనర్ అశ్వినీ తానాజీ వాఖడే వెంటనే ఘటన స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితిని సమీక్షిస్తూ మంటలను పూర్తిగా ఆర్పే వరకు పర్యవేక్షించారు. దాదాపు మూడు గంటలు పైగా శ్రమించిన ఫైర్స్, బల్దియా డి ఆర్ ఎఫ్ సిబ్బందిని, పోలీసులను ఈ సందర్భంగా వారు అభినందించారు.



### శభాష్ ఇన్స్పెక్టర్ గోపి
### మంత్రి సురేఖ తోపాటు ఉన్నతాధికారుల ప్రశంసలు

పోచం మైదాన్ లో జరిగిన ఫైర్ ఆక్సిడెంట్ లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎస్బిఐ లైఫ్ ఎంప్లాయిస్ తో పాటు లోపల ఉన్న షాపు యజమాను లను బయటికి తీసుకురావడంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా లోపలికి వెళ్లి అద్దాలను బ్రేక్ చేసి వారిని బయటికి తీసుకొచ్చిన మట్టెవాడ పోలీస్ ఇన్స్పె క్టర్ గోపిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. సమయ స్ఫూర్తితో త్వరగా నిర్ణయం తీసుకొని వారి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేసిన గోపి తో పాటు ఒక కానిస్టే బుల్ ను కూడా అభినంది స్తున్నారు. స్వయంగా మంత్రి కొండ సురేఖ రెండు గంటల పాటు అక్కడే ఉండి భారీ నష్టం జరగకుండా అధికారు లతో సమన్వయం చేశారు ఈ సందర్భంగా మంత్రి సురేఖ తోపాటు జిల్లా ఉన్నత స్థాయి అధికా రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ఇన్స్పెక్టర్ గోపికి అభినందనలు తెలిపారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చర్చి లలో అన్ని గ్రామాలలో క్రైస్తవులు ఏసుక్రీస్తు పాటలు పాడు కుంటూ, వాక్య ధ్యానాన్ని ధ్యానించి, శాంతి కరుణ కృపాలతో, ప్రత్యేక ఆరాధన క్రమములు బోధించి, క్రైస్తవ సోదరీ సోదరీమ ణులు, ఏసుక్రీస్తు పాపుల కొరకు సిలువపై మరణించిన ఏడు మాటలను ధ్యానించి ప్రత్యేక ప్రార్థనలు జరుపుతున్నారు. ప్రజల రక్షణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఏసుక్రీస్తును క్రైస్తవ మత పెద్దలందరూ శుక్రవారం రోజున ఉపవాస దీక్షలు చేసి ఏసు క్రీస్తు సంతాప దినంగా భావించుకున్నారు. ఏసుక్రీస్తుకు సిలువ వేయబడిన తిరిగి మూడవ రోజున పునరుత్థాన దినాన్ని ఆదివారం రోజున ఈస్టర్ పండుగ జరుపుకుంటారు.

## ఏసుక్రీస్తు త్యాగం మరువలేనిది

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** ఏసుప్రభ మనందరి పాపాల నిమిత్తం తన విలువైన ఆఖరి రక్తపు బొట్టు శిలువలో తన విలువైన రక్తం చిందించిన త్యాగాన్ని మరువలేమని పాస్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి 55వ డివిజన్ భీమారంలో గుడ్ ఫ్రైడే దినాన్ని పురస్కరించుకొని సంఘాల విక్టర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, పాస్టర్ ప్రవీణ్‌కు మార్ మాట్లాడుతూ.. సిలువ మోస్తూ ప్రభువైన ఏసుక్రీస్తు మన పాపాల కొరకై ఎంతో భారం మోసి తన భుజాలపై గాయాలైన లోక రక్షణకునిగా ఆయన చేసిన త్యాగ ఫలితమే ఈ శుభ శుక్ర వారం గుడ్ ఫ్రైడే అని కొనియాడారు. ఈ సందర్భంగా భీమారం పుర వీధుల్లో ర్యాలీ చేపట్టి బస్టాండ్ సెంటర్‌లో ఏసుప్రభు చేసిన త్యాగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, యువతీ యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తే సహించం...

**ప్రజాపక్షం/రామాయంపేట :** కాంగ్రెస్ పార్టీపై, మెదక్ ఎమ్మె ల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్‌రావు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావుతో పాటు కాంగ్రెస్ నాయకులను మెదక్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు ఇష్టానుసారంగా తిట్టడం సరైంది కాదన్నారు. పత్రికల్లో పేరు కోసం విమర్శలు చేస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. గతంలో పద్మాదేవేందర్‌రెడ్డితో పాటు ఇతర నాయకులపై ఆంజనేయులు తీవ్రంగా దూషించాడని ఇప్పుడు అతన్ని పద్మ వెనుకేసుకురావడం సరికాదన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణా మాలు ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రమేష్‌రెడ్డి, దోమకొండ యాదగిరి, పుట్టి అక్షయ్‌కుమార్, పడాల శివప్రసాద్, విప్లవ్, ఎనిశెట్టి అశోక్, డాకి స్వామి, నాగులు, వినయ్‌సాగర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా సర్జరీ చేసి దాతృత్వం చాటుకున్న డాక్టర్ సుధీర్



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ పరిధి 56వ డివి జన్ కాంతయ్యనగర్ కాలనీకి చెందిన కందుకూరి బిక్షపతి కుమారుడు కందుకూరి మహేష్ రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమా దంలో కాలు విరగడం వల్ల డాక్టర్లు కాలిలో రాడ్ అమర్చారు. దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఆర్థిక సమస్యల వల్ల కాలు లోపల ఉన్న రాడ్‌ను తొలగించలేదు. క్రమేణా కాలు లోపల ఇన్‌ఫెక్షన్ అయిన నొప్పితో బాధపడుతు న్నాడు. ఈ విషయాన్ని కాలనీ వాసులు ఇమ్మడి రాజీవ్, ఇమ్మడి సుందర్‌లు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు కొంక హరిబాబు దృష్టికి తీసుకెళ్లగా హరిబాబు వెంటనే స్పందించి ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సుధీర్ సహకారంతో కందుకూరి మహేష్‌కు ఉచి తంగా శస్త్ర చికిత్స చేయించి రాడ్‌ను తొలగించారు. ఈ సంద ర్భంగా హరిబాబు మాట్లాడుతూ.. మహేష్ ఆరోగ్య, ఆర్థిక పరిస్థితి వివరించగానే పెద్ద మనస్సుతో అర్థం చేసుకొని మహేష్‌కు ఉచి తంగా శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ కంచర్ల సుధీర్‌కు మహేష్ కుటుంబం, 56వ డివిజన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా కొమ్మాల లక్ష్మీ నర్సింహస్వామి రథోత్సవం



**ప్రజాపక్షం/గీసుకొండ :** మండలం లోని కొమ్మాల లక్ష్మీ నర్సింహస్వామి జాతరలో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారి రథోత్సవం వైభవంగా జరి గింది. స్వామివారితో పాటు అమ్మవార్లు భూదేవి, నీలాదేవిలను గుట్ట కిందకు తోడుకొని వచ్చారు. అనంతరం లక్ష్మీ న ర్సింహస్వామిలతోపాటు అమ్మవార్లు భూదేవి, నీలాదేవిలను సుందరంగా అలంకరించి రథంపై భక్తుల సందర్శ నార్థం ఉంచారు. రాత్రి 10 గంటల తరువాత కొమ్మాల లక్ష్మీ నర్సింహస్వామి గోవిందా అంటూ భక్తుల నినా దాల మధ్య రథాన్ని గుట్ట చుట్టూ తిప్పారు. శనివారం స్వామివారిని విశ్వనాథపురం గ్రామానికి తీసుకొని వెళ్ల నున్నట్లు ఆలయ ఈవో శేషగిరి, వంశ పారంపర్య ధర్మ కర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు రామాచార్యులు, విష్ణు, ఫణీంద్ర తెలిపారు. రథోత్సవం సందర్భంగా స్థానిక సీఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిం చారు. జాతరలో స్థానిక ఎంపీఓ ఆడెపు ప్రభాకర్ ఆధ్వర్యంలో 50 మంది సిబ్బందితో పారిశుధ్య పనులు చేపట్టారు. జాతర ప్రాంగ ణంలో దుమ్ము ధూళి లేవకుండా ట్యాంకర్లతో ఎప్పటికప్పుడు నీటిని చల్లించారు. జాతరలో టీం లీడర్లుగా పంచాయతీ కార్యదర్శులు నూనె వేణుప్రసాద్, శంకర్‌రావు, ప్రశాంత్, రవికర్‌బాబు, శ్రీధర్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, మండలాధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, పారిశ్రామిక వేత్త అల్లం బాలకిషోర్‌రెడ్డి, మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్లు నీరటి రవీందర్‌రెడ్డి, లింగారెడ్డి, గడ్డమీద కుమారస్వామి, ఎంపీటీసీ గోపాల్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై కేసు నమోదుచేయాలి

**ప్రజాపక్షం/గీసుకొండ :** సీఎం రేవంత్‌రెడ్డిపై మూడు రోజుల నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నందుకు నిర సనగా శుక్రవారం పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి ఆధ్వర్యంలో పలు వురు నాయకులతో కలిసి గీసుకొండ పోలీస్‌స్టేషన్‌లో కేటీఆర్‌పై ఫిర్యాదు చేశారు. కేటీఆర్‌పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొమురారెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల నిమిత్తం కాంట్రాక్టర్లు, బిల్డర్స్ వద్ద నుంచి రూ. 2500 కోట్లు సీఎం రేవంత్‌రెడ్డి వసూలు చేసి ఢిల్లీకి పంపించారని అసత్యాలను ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీపై, సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత విమ ర్శలు చేస్తూ ఆయన పరువు, బాధ్యతలకు భంగం కల్గి



స్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల తర వాత బీజేపీలోకి వెళ్తారని సీఎం స్థాయిని తగ్గించే విధంగా వ్యాఖ్యలు చేసి తెలంగాణ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని, సీఎంపై నిరాధారమైన ఆరోప ణలు చేస్తూ వ్యక్తిగత పరువు ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీని వాస్‌రెడ్డి, జిల్లా నాయకులు కొమురారెడ్డి, మండల నాయకులు జావిద్, రమేశ్, అశోక్ పాల్గొన్నారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన డాక్టర్ రామకృష్ణ



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి, ఐఎన్‌టీ యూసీ నేషనల్ చైర్మన్ స్వామినాథ్ జైస్వాల్‌లను డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కలిసి వరంగల్ ఎంపీ అప్పరెంట్ వరంగల్ ఎంపీ టికెట్ తనకు కేటాయించా లని కోరగా సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి తది తరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లా డుతూ.. పార్టీకి సేవలందిస్తూ ఇటు ప్రజలకు సేవలందిస్తూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సర్కారు కొలువుకు రాజీనామా చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు అనునిత్యం వారి మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం జరిగిందన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో తన కంటూ ఒక గుర్తింపు ఉందంటూ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్య క్షుడు నందిపాక భాస్కర్, వరంగల్ జిల్లా నాయకుడు వల్లాల జగన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన అనిల్ కుమార్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి 40డివిజన్ ఇంచార్జ్ వోగిలి శెట్టి అనిల్ కుమార్ శుక్రవారం మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు దంపతులను కలిసి కాంగ్రెస్ కండువా కప్పు కున్నారు.కాంగ్రెస్ లో చేరిన అనిల్ కు శుభాకాం క్షలు తెలిపి పార్టీ కొరకు హార్నిశలు పనిచేయాలని కొండా దంపతులు అన్నారు.

## పార్టీ గెలుపుకు కృషి చేయండి...

**ప్రజాపక్షం/రామాయంపేట :** బీజేపీ పార్టీ అధికా రంలోకి రావాలంటే కార్యకర్తలు కష్టపడి పనిచే యాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం రామాయంపేట పట్టణంలో కార్యకర్తల సమావేశా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నాయకులు పంజ విజయ్‌కుమార్, బానుచందర్, రమేష్, సిద్ద రాములు, సతీష్‌తో పాటు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హసన్‌పర్తి మండ లంలోని మల్లారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి పల్లి ఉప సర్పంచ్ గాజు యుగందర్ యాదవ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే నాగ రాజు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వా నించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ గాజు యుగందర్ యాదవ్ తో పాటు కిషాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట నర్సింహారెడ్డి, హసన్‌పర్తి కాంగ్రెస్ మండల అధ్య క్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు తంగెళ్ల తిరుపతి, ఎంపిపి కేతపాక సునిత, సాంబయ్య పాల్గొన్నారు.

# సామూహిక ఇఫ్తార్‌లు మత సామరస్యానికి ప్రతీకలు

**ప్రజాపక్షం/జహీరాబాద్ :** సామూహిక ఇఫ్తార్లతో మత సమరస్యనికి ప్రతీకలుగా నిలుస్తాయని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉందని, కొందరు రాజకీయ స్వార్థంతో మతల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బతిస్తున్నారని జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి జహీరాబాద్ పట్టణంలోని మహీంద్ర కాలనిలో గల మాజీ మంత్రి స్వర్గీయ మొహమ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు తెలంగాణ రాష్ట్ర మాజీ ఇండస్ట్రీయల్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక ఎమ్మెల్యే కొనింటి మణిక్ రావు, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మణిక్



రావు పార్టీ శ్రేణులను ఖార్జురా పండ్లు తినిపించగా గాలి అనిల్ కుమార్ మాజీ చైర్మన్ తన్వీర్ ని ఖార్జురా పండు తినిపించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు చాలా పవిత్రమైందని నెల రోజులపాటు ముస్లిం సోదర సోదరీమణులు కఠోర దీక్షలతో ఉపవాసాలు ఉంటారని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, కొందరు తమ స్వార్థంతో రాజకీయ లబ్ది కోసం మతల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొడుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప యాదవ్, మొగుడం పల్లి గ్రామ ఎంపిటిసి.2 మొహమ్మద్ ఖుత్బొద్దిన్, మాజీ కౌన్సిలర్లు అబ్దుల్లా, మోతీరం రాథోడ్, రాములు నేత, సీనియర్ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం షామ్స్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మొహమ్మద్ తజోద్దీన్, సంగరెడ్డి జిల్లా ఎఐబిఎస్ఎస్ అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్, మర్రి బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మొహమ్మద్ మొయిన్ మీ సేవ, మొహమ్మద్ నవీద్, నాయకులు, జగదీష్ అల్లిపూర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజ స్థంభ ప్రతిష్టా మహోత్సవం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మండల పరిధిలోని పీర్లపల్లిలో శుక్రవారం ధ్వజ స్థంభ ప్రతిష్టా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పోలిమెరలో నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ ఆలయాలలో దేవత మూర్థుల ప్రతిష్టా కార్యక్రమాలను స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా ప్రారంభం కాగా, దేవత మూర్తులను జలదివాస, ధ్యాన ధివాసం కార్యక్రమాలను వేద పండితుల సమక్షంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుటుంబ సభ్యులచే సాముహిక రుద్రాభిషేకం నిర్వహించారు. వేద పండితులు అప్పాల విఠల్‌శర్మ, మధుపంతులు ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్టా మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి,స్థానిక నాయకులు సుదర్శన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, గ్రామ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు..

**ప్రజాపోం/సిద్దిపేట అర్బన్ :** విద్యార్థులు విద్యతో సమాంతరంగా అన్ని రంగాల్లో రాణించాలని సిద్దిపేట అర్బన్ మండల ఎంఈవో యాదవరెడ్డి అన్నారు.గురువారం రాత్రి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆధ్యా పాఠశాల రెండవ వార్సికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల యాజమాన్యం మాధవిలత రవిందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిలుగా అనుపమ,సౌజన్యలు పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి.

## బిజెవైఎం జిల్లా అధ్యక్షుడిగా నాగరాజు

**ప్రజాపక్షం/ములుగుజిల్లా ప్రతినిధి :** బిజెవైఎం ములుగు జిల్లా అధ్యక్షుడిగా ములుగు పట్టణానికి చెందిన రాయంచు నాగరాజును జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం నియమించారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుండి నిత్యం విద్యా రంగ సమస్యలపై పోరాటం చేస్తూ నాటి నుండి నేటి వరకు సమస్యలపై పోరాడుతున్న రాయంచు నాగరాజును బిజెవైఎం జిల్లా అధ్యక్షుడిగా నియమించి నియామక పత్రాన్ని అందించినట్లు తెలిపారు. గతంలో ఏబివిపిలో, ఉమ్మడి జయశంకర్ జిల్లాలో యువ మోర్చా



జిల్లా ఉపాధ్యక్షుడిగా కూడా చేశారని అన్నారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు, సిరికొండ బలరాం, జిల్లా, మండల స్థాయి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ విద్యార్థులకు బాసటగా నిలుస్తామని అన్నారు. నరేంద్రమోడీ చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి చేరవేసి రాబోయే మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని అన్నారు. ములుగు నియోజకవర్గంలో అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.

## ఆర్ఎస్‌పి అడుగుజాడల్లో ముందుకెళ్తా



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ఆర్ఎస్‌పి అడుగుజాడల్లోనే ముందుకెళ్తానని బొల్ల కార్తీక్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఐపిఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా కండువా కప్పుకొని బిఆర్ఎస్‌లో బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్ల కార్తీక్ చేరారు. అనంతరం కార్తీక్ మాట్లాడుతూ స్వేరోస్ నెట్‌వర్క్ ఏర్పాటు చేసి నాటి నుండి దాదాపు 15 సంవత్సరాలుగా మాజీ ఐపిఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో నా ప్రయాణం నడుస్తుందని, ఈ సమాజంలో నా కంటు ఒక గుర్తింపు రావడానికి నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోనే నా ప్రయాణం అని కార్తీక్ అన్నారు. ములుగు నియోజకవర్గంలో పదవులతో సంబంధం లేకుండా బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్తీక్ అన్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పక్టర్ విద్యాసాగర్ సూచించారు.గురువారం రాత్రి బక్రిచెప్యాల గ్రామంలో పోలీస్ శాఖ కాళా బృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల,గంజాయి మత్తు పదార్థల వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించారు.వాహన దారులు తప్పకుండా హెల్మెంట్ ధరించి రోడ్డు నియమాలను పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడుపరాదని అన్నారు.భారత ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిన సీ విజిల్ యాప్‌ను గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రా ప్రజలు ప్రజాప్రతినిధులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరి చేరికను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి కార్యకర్తలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరికను వ్యతిరేకిస్తూ శుక్రవారం నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో దీపాదాస్ మున్షీతో సమావేశమై నియోజకవర్గ పరిస్థితులను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు 30 సంవత్సరాల నుండి శ్రీహరి ఏ రకమైన ఇబ్బందులు పెట్టడం జరిగిందో తెలియజేశారు. రానున్న 2 రోజులలో వేలాది మంది కార్యకర్తలతో భారీ సభ నిర్వహించి పార్టీ నాయకులు ఆయన చేరికను ఏవిధంగా వ్యతిరేకిస్తున్నారో అధిష్టానానికి తెలిపే విధంగా సభను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సింగపురం ఇందిర కార్యకర్తలకు ఇబ్బంది



లేకుండా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా కల్పించడం జరిగిది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇంచార్జి బూడిద సదానందం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, జీడికల్ దేవస్థాన చైర్మన్ ఏలె మూర్తి, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు చీటకోరు సంపత్, జిల్లా నాయకులు బాబు, ఉపేందర్, అశోక్ పాల్గొన్నారు.

## తిరుపతికి సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయం

**ప్రజాపక్షం/పాలకుర్తి :** నా విజయాన్ని ఆకాంక్షించి తిరుపతికి సైకిల్ యాత్రను ఐలేష్ యాదవ్ చేపట్టడం అభినందనీయమని, మీ అభిమానాన్ని జీవితాంతం గుర్తు చేసుకుంటూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని ఐలేష్ అభిమానాన్ని ఎన్నటికీ మర్చిపోలేనని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తీగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైకాని ఐలేష్ చేపట్టిన తిరుపతికి సైకిల్ యాత్రను ఆ గ్రామ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రయాణం పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పోగు రాజేశ్వరి శ్రీనివాస్, ఎం రాఘవరావు, వెంకటేష్, కుమార్, భార్గవ్, వీరాంజనేయులు పాల్గొన్నారు.



## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** యువ నేతాజి ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన మింగాల హృదయ మేరీ 6వ వర్ధంతి సందర్భంగా కుమారుడు కోడలు వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ మింగాల బెల్సన్ సమత దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్, వరంగల్‌లో ఉన్న చిన్నారులకు 291వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ మింగాల బెల్సన్ సమత, మింగాల హెన్రిసన్, యువ నేతాజి ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్‌కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు, కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువాల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్‌కుమార్, మునిగాల రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళ్ళి రక్షణకు యేసుక్రీస్తు సిలువ మరణం

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** మానవాలి రక్షణకు యేసుక్రీస్తు సిలువ మరణం పోందారని అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలములోని ధర్మసాగర్ రిజర్యాయర్ కోండపైకరుణాపురం గ్రామల్లో శుక్రవారం గుడ్‌ప్రైడే సందర్బంగా భక్తిశద్దలతో ప్రార్ధనలు నిర్వహించారు.ఈసందర్బంగా రెవ.డాక్టర్ సంగాల పాల్సన్ రాజు భక్తులను ఉద్దేశి ప్రసంగించారు.ప్రపంచ మానవాళి ఆత్మల రక్షణార్ధం కోసం కల్వరి సిలువలో ప్రాణాన్ని అర్పించిన త్యాగమూర్తి యేసుక్రీస్తు అని కరుణాపురం క్రీస్తు జ్యోతి మినిస్ట్రీ ఫౌండర్ అంతర్జాతీయ స్థాయి ప్రసంగీకులు రెవ.డాక్టర్ సంగాల పాల్సన్ రాజు



అన్నారు. సీలువలో చేసిన త్యాగం వల్లనే నేడు మానవాళి రక్షణ లభిస్తుందని అన్నారు.యేసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. ఈకార్యక్రమములో .డాక్టర్ జయప్రకాశ్, డాక్టర్ ప్రధీఫ్, యోహన్న పాల్ పాల్గోన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన చిమ్మ రాజు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ బాధిత కుటుంబాన్ని శుక్రవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. వారి కుటుంబా



నికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, వైస్ ప్రెసిడెంట్ కాసర్ల రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్‌రావు, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వా టిప్పర్ యూనియన్ ఎన్నిక

### అధ్యక్షుడిగా వాసిమల్ల రమేష్

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ టిప్పర్ యూనియన్‌ను శుక్రవారం నూతనంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వాసిమల్ల రమేష్, ఉపాధ్యక్షులుగా కుట్టయ్యల్ల నర్సింగం,ప్రధాన కార్యదర్శిగా ఎర్రవెల్లి వెంకటేష్,సహాయ కార్యదర్శిగా దోనే లింగరావు, కోశాధికారిగా దూమాల సురేష్, కార్యవర్గ సభ్యులుగా దూమాల మహేష్, ఐలేని లచ్చిరెడ్డి, సంఘ స్వామి, దోని శ్యామ్‌లను ఎన్నుకున్నారు.